చదువరికాదు మూర్ఖుడు. శౌర్యమే ప్రధానమయింది. కల్లు జేవురించాయి, రౌద్రముట్టిపడింది, కాలాగ్నిరుద్రుడయ్యాడు. గోడకు వ్రేలాడుచున్న పట్టాకత్తి తీసి యిద్దరిని కత్తికెరజేశాడు. కథానాయకుని సౌందర్యము యిద్దరు స్త్రీలచే నపహరింపబడి మూర్ఖునిచేతిలో మూలచ్ఛేదమొనరింపబడినది. యిక చెప్పటకేమున్నదన్నాడు మానాన్న. కథ కన్నీళ్ళతో ముగిసింది.

ఇందువల్ల సౌందర్య ముండకూడదని కాదు. స్త్రీలకైననూ పురుషులకైననూ సౌందర్యమునకుతోడు సద్గుణములుండకున్న యిట్టి ప్రమాదములు రాకతప్పదు. ఎల్లరు సద్గుణముల కొరకు పాటుపడుదురుగాక—

డొల్తాబాదా హనుమాయమ్మ.

# నిష్కళంకమైన ప్రేమ.

అది సాయంసమయము. సూర్యుడు ఎఱ్ఱబారిన ముఖముతో పశ్చిమశైల శిఖరమునందధిరోహించియుండ బంగరుపూత చందంబున సకల పదార్థములపై నీరెండ వ్యాపించి నూతనాలంకారమును తెచ్చెను. మలయమారుతము ఆరోజున జరిగినవార్తలు బీచివొడ్డున కూర్చున్నవారి కర్ణములలో వూదుతున్నది. వీచుచున్న మలయమారుతమునకు ఒడ్డున పిల్లఅలలులేస్తూ తీరాన్ని ముద్దుపెట్టుకుని తిరిగిపోతూన్నాయి. సుదర్శనం ఆచల్లగాలి అనుభవిస్తూ నాకేమీ సంభంధం లేదనట్లుగా నిర్మానుష్యమైన ప్రదేశమున కూర్చుని వృషాపరిణీయమను నాటకము చదువుచుండెను. ఏదిమో బాధకలిగినదన్నట్లుగా వెనుకకు తన ముఖము త్రిప్పి జూచెను బి. ఏ. క్లాసు చదువుతున్న మహమ్మదీయ యువతి నెరజాణ పత్రిక జూచుచున్నది. సుదర్శనం చూపులు ఆమె హృదయములో గుచ్చుకొన్నాయి. ఆమె చేతులకు బంగారు గాజులున్నవి. ఆమె హస్తము కదలినపుడెల్ల తళ తళలాడుచున్న ఆగాజులు కదలి మెఱుగులు గ్రుక్కుచున్నవి. ఆమె కర్ణములనుండి వ్రేలాడుచున్న లోలకులు మందమారుతమునకు కదలుచున్నవి. ఆమె చెక్కిన చందనపుబొమ్మలాగాపొడుగ్గాను, తెల్పుగాను, వుంటుంది. దొండపండువంటి పెదిమలు, మృదుమృణాళికలవంటి భుజములు, ఇందుమండలములాటి ముఖపద్మము, చంద్రప్రభలలాటి చెక్కిళ్ళు, కజ్జలరేఖాంకితములైన దీర్ఘనేత్రములు, సొంతో అందం కూరుస్తాయి. సిల్కుచీరెకట్టి, కళ్ళకు చలువద్దాలు, కాళ్ళకు కలకత్తా శేండిల్సు, ధరిస్తే పాశ్చాత్యస్త్రీలు జ్ఞాపకమొస్తారు. వారిరువురి హృదయములందు ప్రేమ అంకురించింది. కొంచెంచీకటిపడింది. చంద్రుడు బాగాపైకివచ్చాడు. ఎవరిండ్లకు వారు వెళ్ళిపోయారు.

సైదా గదిలో కుర్చీమీద కూర్చుని యీ క్రిందివిధంగా పరితపించు చుండెను.

"ఆహా! యీ వియోగదుఃఖము నేగతి భరింపగలను? అనేకరీతులుగా నామనస్సు శాంతిబఱుప యత్నించితిని. కాని ఏమిజేసినను ఎంత యూరడించుకొన్నను ప్రయోజనమే లేకపోవుచున్నది. ఎంతమఱుతమన్నను మఱుపురాకుగదే?

నా మనస్సుకెంత సమాధానము చెప్పుకొన్నను నిష్ఫలమే యగుచున్నది. "

విచారముతో ఆమె హృదయము మాటిమాటికి సుదర్శనునిపై పరుగెత్తుచుండుట చూచి చేయునది యేమియులేక వేడినిట్టూర్పులు విడువసాగెను. లోపలనుంచి " సైదా " అను కేక వినబడెను. ఆమె వెంటనే లేచి వెళ్లెను. ఆదినమున సుదర్శనాన్ని జూచినది మొదలు ఆమె హృదయము కొంతయాందోళన పడసాగెను. ఆమె కాలేజీకి వెళ్ళటంగూడా మానుకుంది. సుదర్శనుడు ఆమెముందు నాట్యమాడుచున్నట్లుండెను.

సుదర్శనం ఒక బీదకుటుంబములోని వాడు. ప్రపంచములో 'నా' అన్నవారు అతనికి లేరు. అతని చిన్నతనమందే తల్లిదండ్రులు మరణించిరి. ఆగ్రామంలో వరప్రసాదరావుగారను ధనవంతులుగలరు. వారికి సా॥ 1కి 5000 రూ. వచ్చును. పిల్లలులేరు. తల్లిదండ్రులు గతించగానే సుదర్శనరావును వరప్రసాదరావుగారు దత్తత చేసుకొన్నారు. సుదర్శనం కొన్నిరోజులువరకు వారే తల్లిదండ్రులు అనుకొనెడివాడు. వారుకూడా పుత్రవాత్సల్యముతోనే పెంచుచుండిరి. సుదర్శనం చీకటి పడినతర్వాత ఇంటికి రాకపోతే ప్రసాదరావుగారు వూరంతా వెతికేవారు. అతనుకూడా వారియెడల వినయ విధేయతలుగలిగి మెలగుచుండేవాడు.

అతను ఇపుడు బి. ఏ. చదువుతున్నాడు. అతనికి చెడుస్నేహాలులేవు. క్లాసులో ఫస్టుమార్కు. అందువలన క్లాసులోని కుర్రవాళ్ళందరు యీతనియెడల అసూయను జూపుచుండేవారు. కవిత్వధోరణి కూడా కొంచెంవుంది. పద్యాలు వ్రాసి భారతి, గృహలక్ష్మి మొదలగు పత్రికలకు పంపుతూండేవాడు. పత్రికలు అతనిప్రక్కనుంటే నిద్రాహారాలు కూడా అవసరంలేదు. తనకు పుత్రులులేకపోయినా యిలాంటి తెలివిగల పుత్రుడు దొరకుటవలన ఆయన సంతోషం పొందేవాడు. భగవంతుడు తనకొఱకై యీకుఱ్ఱవానిని సృష్టించాడు అనుకునేవాడు. ప్రసాదరావుభార్య అనసూర్య ఆమెగూడా యీతనియెడల చాలాప్రేమగావుండేది. సైదాను సముద్రపుటొడ్డున జూచినది మొదలు ఆమెను ఎట్లైనా వివాహమాడవలెననుకున్నాడు. ఆమెను అతని హృదయపీఠమందు ప్రతిష్ఠింపజేసి ప్రేమప్రసూనములతో పూజించుచుండెడివాడు. ఎన్నటికైనా, ఎన్నికష్టాలు సహించినా, ఎంతమంది బంధువులు విడనాడినా, ఆమెనే పెండ్లి చేసుకొన నిశ్చయించినాడు. అతని మనోనిశ్చలతను, హృదయ నైర్మల్యమును, జూచి ఆమెకూడా అతనినే వివాహము చేసుకొన నిశ్చయించింది.

అది రాత్రిసమయము. ప్రశాంత నీలాకాశమున నసంఖ్యాకములగు తారలు లజ్జతో నవ్వుచుండెను. చంద్రుడు నిజశీతల కిరణములతో వసుధాతలమున నమృత తుషారములను గురిపించుచుండెను. సుదర్శనం భోజనంచేసి గదిలోనికి వెళ్ళి చదువుకొనుచున్నాడు. ఎవరో ఒక చిన్నకుర్రవాడు ఒకలేఖ అతనికి అందిచ్చి పాఱిపోయెను. ఆలేఖయం దీవిధముగా యుండెను.

హృదయేశ్వరా? నాడు మిమ్ము వీడినది మొదలు నాహృదయము ప్రతిక్షణము మీకై తల్లడిల్లుచున్నది. కనులు మూసుకొని నంతనే

నాహృదయ పద్మమందు నీదివ్యసుందర ప్రతి నిను గాంచుచున్నాను. పాషాణ హృదయుండగు మరుడు వేయుబాణములచే హృదయము చీకువడియున్నది. తామదయచేసి యెడనెడ సణచిపెట్టినగాని నాప్రాణము లుండవు.

సైదా.

సుదర్శనుడు సైదాను వివాహమాడుటకు సైదాతండ్రికూడా అంగీకరించినాడు. నిష్కళంకమైన ప్రేమ జాతిని లక్ష్యపెట్టదు. సమాజమును మన్నింపదు. బాధలకు భయమొందదు. జాతి మతవైషమ్యము యీ ప్రేమను నశింపజేయలేదు.

ఒకశుభవారమునాడు వివాహం జరిగింది. నేను మహమ్మదీయ కన్యను వివాహమాడినను నేనిదివరకు ఎట్లుంటినో అట్లే యుండగలనుగాని కూరికకృత్యములకు లోబడను. నాపెంపుడుతల్లి తండ్రులను దైవ సమానముగా చూచెదను. వారుకూడా నాయందు అట్లే యుండగలందు లకు కోరుచున్నాను. నేనిట్లు జేసితినని నన్ను మీరు నిందించవద్దు. నాకు ఆమెయందు నిష్కళంకమైన ప్రేమ యుండుటవలన ఆమెను పెండ్లాడితిని. ఆమెను పెండ్లాడినంతమాత్రమున నాహృదయములో భక్తి, సుకుమారత, ఎక్కడికి బోవును? తనయందు నిష్కళంకమైన ప్రేమ యున్నవారినే పెండ్లాడవలెను. లేనియెడల గల్గు నష్టములు మనము కన్నులారా గాంచుచున్నాముగదా? అని సుదర్శనం సభజేసి చెప్పెను. ప్రసాదరావుగారు, అతనియొక్క నిష్కళంక ప్రేమనుజూచి సంతోషమొందెను.

జనస్వామి కోదండరామశాస్త్రి.

---

# రామేశం పెళ్లిప్రయత్నం.

రామేశానికిప్పుడు సుమారు యిరవై ఏళ్లుంటాయి. ఛాందసులైన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా తండ్రిబుద్ధులు కాస్తయినా అంటలేదు. చిన్నప్పుడు అల్లరి చిల్లరిగా తిరిగి III Form (Honours) చదివి డిగ్రీ పొందకుండా ఇవతల పడ్డాడు అన్న గణేశం, పాపం తండ్రిపోయినప్పట్నించి ఆదరించి, సోదరప్రేమకలవాడుగనుక దగ్గరకితీసి పోస్టుఆఫీసులో తనకి సహాయంగా ఉంచుకున్నాడు. గణేశం Village Post Master అయితే రంగంపుత్తరాలు, మణియార్డర్ల బాపతు మామూళ్లు నెలకి 20, 30 రూ॥లు కళ్ళచూసేవాడు. అన్నదగ్గరనుండి Work బాగా నేర్చుకుంటున్నాడు రామేశం.

ఓసారి ఓ అవాంతరం వచ్చి పట్నం వెళ్ళవలసొచ్చింది గణేశం. సర్వం రామేశానికి అప్పజెప్పి కమీషను బాపతు డబ్బులు ఓపెట్టెలో వేసి జాగ్రత్తపెట్టమని మరి మరీ చెప్పి ప్రయాణం అయ్యేడు. నరే మనరొట్టె నేతిలోపడిందని ఎగిరి గంతేశేడు రామేశం. అతి Strict గా Collect చెయ్యడంవల్లనైతే నే, ఆరోజుల్లో ఉత్తరాలు, మణియార్డర్లు ఎక్కువైతేనే అన్న పట్నంనుంచి రావడం ఆలశ్యంవల్లనైతేనే, 200 బకీదేసేడు.

ఈడబ్బుచ్చుకు జారిపోదామా అని వేశాడు ప్లాను. కాని అన్న అంటే సింహస్వప్నం. భయం వేసింది. ఒక వింతవ్యూహం తోచింది. అన్నవొచ్చే లోపున పెళ్ళిచేసుకుని అత్తవారింటికి దాటేదా